మరో ప్రజా సంకల్పం

Maro Praja Sankalpam • Main Edition

అరాచకాలకు అడ్డుకట్ట వేసేదెప్పుడు?

అధికారం అండతో సెటిల్మెంట్లు.. భూదందాలు.. బెదిరింపులు.. దాడులు.. మహిళలపై వేధింపుల ఆరోపణలు.. ఇలా వరుస వివాదాల్లో కూటమి ప్రజాప్రతినిధుల పేర్లు వినిపిస్తున్నా చంద్రబాబు ప్రభుత్వం ఏం చేస్తోందన్న ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పాలకులపైనే ఆరోపణలు వస్తుంటే సామాన్యులకు దిక్కెవరు? తప్పు చేసినవారిపై చర్యలు తీసుకోకుండా పార్టీ విచారణలు, హెచ్చరికలు, ఉత్తుత్తి సీరియస్ లతో సరిపెడితే ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నట్టు? చట్టం సామాన్యులకేనా.. అధికార పార్టీ నేతలకు వర్తించదా? అధికారం శాశ్వతం కాదు.. ప్రజల సహనానికీ హద్దుంటుంది. ఆరోపణలపై నిష్పాక్షిక విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే ప్రజాక్షేత్రంలో సమాధానం చెప్పకోక తప్పదని వైయస్సార్ సీపీ హెచ్చరించింది.

Main Edition
10 Oct 2026 Page No. 3